మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 69
పేజీలు : 3

శనివారం
27.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in


ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## స్థానిక సంస్థల ఎన్నికలు

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై జీవో విడుదల

**టి మీడియా, సెప్టెంబర్ 26, హైదరాబాద్ బ్యూరో :**

స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. ఈ దిశగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై బీసీ సంక్షేమశాఖ జీవోను(ప్రభుత్వ ఉత్తర్వులను) విడుదల చేసింది. డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సు మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జీవో నంబర్ 9ను విడుదల చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50% పరిమితిని ఎత్తివేసి, బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వ ఉత్తర్వులు(జీవో) ఇవ్వాలని ఇటీవల కేబినెట్? నిర్ణయించిన సంగతి తెలిసిందే. మరోవైపు సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు జరగాలని హైకోర్టు గడువు నిర్దేశించినందున దానికి అనుగుణంగా 42% బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం జీవో జారీ చేసింది.









# ఎడతెరిపి లేకుండా వర్షాలు

- కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్‌లు
- మూసారాంబాగ్ బ్రిడ్జి మూసివేత
- పలు జిల్లాలకు అలర్ట్‌లు

**టి మీడియా, సెప్టెంబర్ 26, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. రాష్ట్రాన్ని మరోసారి వరుణుడు ముంచెత్తుతున్నాడు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగలు, వంకలు ఉప్పొంగుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోడకూలి ఓ మహిళ మృతి చెందింది. సంగారెడ్డి జిల్లాలో 65వ జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున నీళ్లు నిలవడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. జిల్లాల్లోనూ దంచికొట్టిన వానలతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది.

### ఇంటి గోడ కూలి మహిళ మృతి

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్?పూర్ మండలం బెంగుళూరులో విషాదం చోటు చేసుకుంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇంటి గోడ కూలి మంద లక్ష్మి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త దుర్గయ్యకు గాయాలు అవ్వడంతో మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతురాలు పక్షవాతం రావడంతో మంచానికే పరిమితమై ఉంది.

### కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద చేరింది. ముత్తంగి ఓఆర్?ఆర్ నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రోడ్డుపై పెద్ద ఎత్తున నీళ్లు నిలిచిపోవడంతో ఆఫీసులకు వెళ్లాల్సిన వారు అవస్థలు పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లిస్తున్నారు.అలాగే హైదరాబాద్?లోని ముసురు పట్టింది. పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, శనివారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. పలు జిల్లాలకు రెడ్?, ఆరెంజ్, ఎల్లో అలర్ట్?ల?ను జారీ చేసింది.హైదరాబాద్? నగరంలోని పలు ప్రాంతాల్లో శు క్రవారం సాయంత్రం మరోసారి కుండపోత కురిసింది. పలుచోట్ల కురిసిన భారీ వర్షానికి నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రోడ్లు వర్షపు నీటితో జలమయమయ్యాయి. రోడ్లపై వరద నీటితో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద

భారీ వర్షం కారణంగా మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలు రాకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేయడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త వంతెన వైపు దారి మళ్లించారు.

### జంట జలాశయాల్లోకి భారీగా వరద

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్?లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరదనీటి ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీ కాలువలోకి విడుదల చేస్తున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

### హిమాయత్ సాగర్ 6 గేట్లు ఎత్తివేత

హిమాయత్ సాగర్? ఆరు గేట్లు మూడు అడుగుల మేర ఎత్తి 6,103 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో మూసీలో వరద ప్రవాహం ఎక్కువైంది. నార్సింగి- మంచిరేవుల వద్ద రహదారిపై వరద నీరు పోటెత్తడంతో ఆ రూట్?లో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. పురానాపూల్, చాదర్ ఘాట్, ముసారాంబాగ్ వద్ద మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసీకి వరద ప్రవాహం పోటెత్తడంతో పరివాహక ప్రాంతాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలను జారీ చేశారు. అఫ్జల్ గంజ్ వద్ద శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయ సమీపంలో నివసిస్తున్న 55 కుటుంబాలను గోడె-కి-ఖబర్ ప్రాంతంలోని కమ్యునిటీ హాల్లోకి తరలించారు.గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షాలతోపాటు మూసీలో వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు గ్రేటర్? హైదరాబాద్ మున్సిపల్? కార్పొరేషన్? కమిషనర్ కర్ణన్ అధికారులతో సమీక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే జలమండలి ఎండీ కూడా జంట జలాశయాల్లో వరద నీటి విడుదలపై వివరాలను ఆరా తీస్తూ సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.

### బొగ్గు ఉత్పత్తికి ఆటంకం :

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ఆర్?జీ-3 పరిధిలోని ఓసీపీ-2 కార్యాలయాల్లోని వరద చేరింది. వేల్ఫేర్ సెక్షన్, సర్వేస్ సెక్షన్, మేనేజర్ రూమ్, వర్క్‌షాపులు, క్యాంటీన్, కార్లు నీట మునిగాయి. బొగ్గు ఉత్పత్తి, ఓబీ మట్టి వెలికితీసే పనులు సైతం నిలిచిపోయాయి. జయశంకర్ జిల్లా భూపాలపల్లి సింగరేణి డివిజన్‌లోని కాకతీయ-2, 3 ఉపరితల గనుల్లో బొగ్గును తరలించే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. భారీ వర్షంతో ఉపరితల గనుల క్వారీలన్నీ బురదమయం అయ్యాయి. లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తొలగింపుతోపాటు రోజుకు 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడిందని సింగరేణి అధికారులు చెబుతున్నారు.

## తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

- 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి



**టీ మీడియా, సెప్టెంబర్ 26,హైదరాబాద్ :**

తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారింగా ఉన్న శివధర్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేస్తున్నారు. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామానికి చెందినవాడు. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లో చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేసి తర్వాత సివిల్ సర్వీసెస్ క్లియర్ చేసి 1994లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశించారు.ఏఎస్పీగా విశాఖపట్నంలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పని చేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్‌గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలందించారు. జిల్లాల ఎస్పీగా, డీఐజీ ఎస్ఐబీగా మావోయిస్టుల అణిచివేతలో కీలక పాత్ర పోషించారు. 2014-2016 మధ్యన తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. 2016 నయీం ఎన్‌కౌంటర్‌లో ఆపరేషన్‌ను ప్లాన్ చేశారు.ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పని చేశారు. నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు ఎస్పీగా పని చేస్తున్న సమయంలో అనేక సెన్సేషనల్ కేసులను పర్యవేక్షించారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్లు, పోలీసు కాల్పులలో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో రాత్రి పగలు శ్రమించి, అన్ని వర్గాల ప్రజలలో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్ధవంతంగా కాపాడారు.విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో రోడ్ భద్రత కోసం అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా పనిచేశారు. పర్సనల్ వింగ్‌లో ఐజి, అడిషనల్ డీజీగా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మళ్ళీ శివధర్ రెడ్డి నియామకం అయ్యారు. గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులను శివధర్ రెడ్డి అందుకున్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు సూపర్ న్యూస్

- ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇళ్ల పనులు
- జాబ్ కార్డులున్నవారికి 90 రోజుల పనులు

**టి మీడియా, సెప్టెంబర్ 26, హైదరాబాద్ బ్యూరో::**



ఇంటి నిర్మాణ ఖర్చులు పెరిగిపోవడంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సాయం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరం అయ్యే ఇసుకను తక్కువ ధరకే అందించాలని, లబ్ధిదారులపై ఆర్థిక భారం ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో లబ్ధిదారుల సమస్యలు, ఇతర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపాధీ హామీ పథకాన్ని అనుసంధానిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

### 90 రోజుల పాటు పనులు

లబ్ధిదారుల సమస్యలతో పాటు కూలీల కొరత, అధిక వ్యయాలు ఇతర ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు దీనికి అనుగుణంగా ప్రతి ఇంటి నిర్మాణంలో ఉపాధి పథకం కింది 90 రోజుల పాటు పనులు నిర్వహించేందుకు అనుమతిస్తూ పంచాయతీరాజ్ శాఖ తాజాగా గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉపాధి కూలీకి రోజుకు రూ.307 వేతనం ఇస్తున్నారు. 90 రోజులకు గాను వారికి రూ.27,630 వరకు ప్రయోజనం కలగనుంది. ఇంటి నిర్మాణంలో భాగంగా బేస్?మెంట్? స్థాయి వరకు 40 రోజులు, స్లాబ్? వరకు 50 పని దినాలను నిబంధనల మేరకు వినియోగించుకోవచ్చు.

### పంచాయతీరాజ్ శాఖ సూచన :

ఎంపీడీవో అధికారులు అర్హులైన లబ్ధిదారుల జాబితాను తయారు చేసి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల నుంచి అనుమతి పొందాలి. అలాగే ఆ జాబితాను గృహ నిర్మాణ శాఖ పాజెక్టు డైరెక్టర్‌కు పంపించాలి. ఉపాధి హామీ ఇందిరమ్మ ఇళ్లను అనుసంధానం తర్వాత నిర్మాణ పనులు పూర్తి కాకుండా మిగతా పనులు జరపొద్దని పంచాయతీరాజ్ శాఖ సూచించింది.

**మూడు స్థాయిల్లో ఫొటోలు అప్‌లోడ్**

ఇంటి నిర్మాణంపై మూడు స్థాయిల్లో పనుల ఫొటోలను, లబ్ధిదారుల ఫొటోతో సహా అప్?లోడ్? చేయాలి. ఆ పనులు పూర్తయిన తర్వాత పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరిస్తూ చెల్లింపులకు అనుమతించాలి. ఈ చెల్లింపులకు సంబంధించి వివరాలను గ్రామ కార్యదర్శి అందరికీ తెలిసే విధంగా పంచాయతీ నోటీస్? బోర్డుపై ప్రదర్శించాలి. ఈ లబ్ధిదారుల జాబితాతో ఒక రిజిస్టర్? తయారు చేసి సామాజిక తనిఖీల సందర్భంగా సమర్పించాలని పంచాయతీరాజ్? శాఖ వెల్లడించింది.

**ఉపాధి హామీ కూలీలకు పని :**


ఉపాధి హామీ పథకం కింద ఇందిరమ్మ ఇల్లుకు అనుసంధానం చేయడం వల్ల కూలీలకు కూడా ఇంటి నిర్మాణ పనుల్లో అవకాశం కల్పించింది. ఈ నిర్ణయంతో వారికి ఉపాధి హామీ కూలీలకు పని దొరకడం మాత్రమే కాక జాబ్? కార్డ్? ఉండి ఇల్లు పొందిన వారికి ఆర్థికంగా వెసులుబాటుతో పాటు దీని వల్ల ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యేందుకు అవకాలున్నాయని అధికారులు తెలిపారు.

### జీఎస్టీ తగ్గింపుతో లబ్ధిదారులకు భారీ ఊరట

సిమెంట్, స్టీల్ జీఎస్టీ శ్లాబ్‌ను కేంద్ర ప్రభుత్వం తగ్గించడం వల్ల వారికి ఉపశమనం కలగనుంది. ప్రస్తుతం ఈ రెండింటికి సంబంధించి 28 శాతం జీఎస్టీ(వస్తుసేవల పన్ను) ఉండగా, ఈ నెల 22వ తేదీ నుంచి అది 18 శాతానికి తగ్గింది. దీంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంలో కొంత ఆర్థిక భారం తగ్గే అవకాశాలున్నాయి.

## 4.7 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం

**-సీఎం చంద్రబాబు**



**టి మీడియా, సెప్టెంబర్ 26, అమరావతి బ్యూరో :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం పలు రంగాలలో దూసుకెళ్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో వెల్లడించారు. పెట్టుబడులు, మౌలిక వసతులు, ఉపాధి, రవాణా, పరిశ్రమల రంగాల్లో రాష్ట్రం వేగంగా ముందుకు వెళ్తోందని వివరించారు.రవాణా, లాజిస్టిక్స్‌లో విస్తరణ: ప్రస్తుతం రాష్ట్ర రవాణాలో 41 శాతం రోడ్ల ద్వారా జరుగుతోందని, జలరవాణా మరింత చౌకగా ఉండటంతో దానికి ప్రాధాన్యం ఇస్తున్నామని సీఎం తెలిపారు. వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీరం ఉండటం ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. రోడ్లు, రైళ్లు, విమానాలు, జలమార్గాలు, పైప్‌లైన్‌ల ద్వారా రవాణాను అభివృద్ధి చేస్తామని చెప్పారు. పైప్‌లైన్ రవాణా ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.హైవేల్లో దేశంలో రెండోస్థానంలో ఉన్నామని, రూ.లక్షన్నర కోట్ల విలువైన జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయని సీఎం వివరించారు. రైల్వే డబుల్ లైన్లను నాలుగు వరుసలుగా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించామని, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. మేం వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్‌ను ప్రారంభించామని గుర్తు చేశారు.పోర్టులు, హార్బర్లు, విమానాశ్రయాలు: లాజిస్టిక్స్ రంగంలో రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని, కొత్తగా వస్తున్న నాలుగు పోర్టులు కార్గో రవాణాను గణనీయంగా పెంచుతాయని సీఎం వెల్లడించారు. పోర్టుల నిర్మాణానికి లక్ష్యాలు పెట్టుకుని వేగంగా పనులు జరుగుతున్నాయని, ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. 2026 ఆగస్టు నాటికి విశాఖ విమానాశ్రయాన్ని పూర్తి చేస్తామని, డిమాండ్ మేరకు టెర్మినళ్లు, రన్‌వేలు విస్తరిస్తున్నామని తెలిపారు. ప్రపంచస్థాయి లాజిస్టిక్స్‌ను ఏపీకి తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, లాజిస్టిక్స్ రంగంలో ప్రస్తుతం 3 లక్షల మంది పనిచేస్తున్నారని చెప్పారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు లాజిస్టిక్స్ యూనివర్సిటీ స్థాపనపై ఆలోచిస్తున్నట్టు వివరించారు.పరిశ్రమలు, పెట్టుబడులు: కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.6.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని సీఎం చంద్రబాబు గర్వంగా ప్రకటించారు. ఇప్పటి వరకు 125 కంపెనీలు వచ్చి, లక్షల ఉద్యోగాలు సృష్టించాయని చెప్పారు. సత్సంబంధాల వల్లే పరిశ్రమలు వస్తాయని, బెదిరిస్తే ఎవరూ పెట్టుబడులు పెట్టరని ఆయన స్పష్టం చేశారు.

వైఎస్సార్సీపీ పాలనలో పెట్టుబడిదారులు భయపడి రాష్ట్రాన్ని వదిలారని ఆరోపించారు.విశాఖను త్వరలోనే ఐటీ హబ్‌గా మారుస్తామని, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ప్రముఖ ఐటీ కంపెనీలు వస్తున్నాయని పేర్కొన్నారు. కియా కంపెనీ కోసం 8 నెలల్లో రిజర్వాయర్‌ను పూర్తి చేసినట్లు, పక్క రాష్ట్రాలకు వెళ్లే అనేక కంపెనీలను ఏపీకి తెచ్చామని గుర్తు చేశారు.

**పర్యాటక అభివృద్ధి**

పర్యాటక రంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, టెంపుల్ టూరిజాన్ని 8 శాతం నుంచి 20 శాతానికి పెంచడమే లక్ష్యమని సీఎం తెలిపారు. పర్యాటక రంగంలో మరో 50 వేల గదులు నిర్మించాల్సి ఉందని చెప్పారు. దసరా ఉత్సవాల జాబితాలో విజయవాడను కోల్‌కతా, మైసూర్‌తో సమానంగా చేర్చామని, రాష్ట్రవ్యాప్తంగా 21 ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. త్వరలో ప్రధాని మోదీ శ్రీశైలం దేవాలయాన్ని సందర్శించనున్నారని తెలిపారు.

**పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ ఎనర్జీ**

2030 నాటికి 120 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యమని, రాష్ట్రవ్యాప్తంగా 500 ఈవీ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని సీఎం చెప్పారు.

# జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిని ఖరారు

- మాగంటి గోపినాథ్ సతీమణి సునీత

**టి మీడియా, సెప్టెంబర్ 26, హైదరాబాద్ బ్యూరో:**



జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాగంటి సునీతా గోపీనాథ్ పేరును ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉపఎన్నికకు పార్టీ అభ్యర్థిగా ఆయన సతీమణి సునీత పేరును బీఆర్?ఎస్? అధినేత, మాజీ సీఎం కేసీఆర్? ప్రకటించారు. పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీహిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతకే ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు బీఆర్ఎస్? తెలిపింది. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గౌరవిస్తూ, జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్? నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ప్రకటించింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ముఖ్యంగా హైదరాబాద్? నగర రాజకీయాల్లో ఈ స్థానం కీలకంగా ఉండటంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్?ఎస్ పార్టీలు తమ శక్తిసామర్థ్యాలన్నీ కూడగట్టుకుంటున్నాయి. ఇది కేవలం ఉపఎన్నిక మాత్రమే కాకుండా మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రతిష్ఠాత్మక పోరాటంగా భావిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్? నెలలో మరణించిన విషయం తెలిసందే. దీంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అవసరం ఏర్పడింది.

**గోపీనాథ్‌పై నమ్మకంతో**

తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై మాగంటి సునీత ఆనందం వ్యక్తం చేశారు. గోపీనాథ్?పై నమ్మకంతో, తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఈ అవకాశం ఇచ్చిన కేసీఆర్?, కేటీఆర్?కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

**మనకే గెలిచే అవకాశాలు**

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, బీఆర్?ఎస్? అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.

**సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు**

జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికలో గెలుపొందేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్?ఎస్?లు శక్తియుక్తులన్నీ కూడగట్టుకుంటున్నాయి. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు బీఆర్?ఎస్? గట్టిగా ప్రయత్నిస్తుంది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్? సతీమణి మాగంటి సునీతను అభ్యర్థిగా ప్రకటించారు. హైదరాబాద్? అన్ని నియోజకవర్గాల్లో విజయ కేతనం ఎగురవేసిన గులాబీ పార్టీ, ఫిరాయింపులు, కంటోన్మెంట్? ఉపఎన్నికలో స్థానాలను కోల్పోయింది. కానీ ఈసారి మాత్రం ప్రభుత్వ వైఫల్యాలను ఆసరాగా చేసుకుని ఎన్నికల్లో దూసుకెళ్లాలని ప్రయత్నిస్తుంది. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, ఫించను, మహిళలకు రూ.2,500 వీటన్నింటినీ ఎన్నికల్లో ప్రజలకు తెలియజేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తుంది.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో శరన్నరాత్రి ఉత్సవాలు

**టీ మీడియా ,సెప్టెంబరు 26, పెబ్బేరు :**



పెబ్బేరులోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠించి నటువంటి లలితా త్రిపుర సుందరిదేవి దేవి శరన్నవరాత్రుల సందర్భ ంగా మహాలక్ష్మి దేవిగా దర్శనం ఇవ్వడం జరిగింది అలాగే ప్రతి శుక్రవారం సాయంత్రం 6 గంటలకు కుంకుమార్చన కార్యక్రమం ఉంటుంది అయ్యప్ప స్వామి ఆలయంలో అమ్మవారి ప్రతిష్ఠ అనంతరం 21వ వారం శుక్రవారం సాయంత్రం 6గంటలకు మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం ఉంటుంది కావున మహిళలు ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు స్థలం ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం లలిత త్రిపుర సుందరి దేవి ఆలయంలో కుంకుమార్చన సమయం సాయంత్రం 6 గంటలకు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని మనవి.

# 4 డిగ్రీలు, 3 పీజీలు

- జీవిత ఖైదీకి గోల్డ్‌మెడల్
- అవార్డు అందుకోబోతున్న యుగంధర్

**టి మీడియా, సెప్టెంబర్ 26, కడప :**



జైలులో ఉంటూ వరుసగా డిగ్రీలు పాస్? అయ్యి విజేతలుగా నిలవటం మనం సినిమాలో చూస్తుంటాం. అలాంటి ఘటనే కడప జిల్లాలో జరిగింది. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలానికి చెందిన యుగంధర్ క్షణికావేశంలో చేసిన హత్య కేసులో కడప కేంద్ర కారాగారంలో సుమారు 15 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్నాడు. ఈ వ్యవధిలో అతను జైల్లో ఉంటూ డిగ్రీలు సంపాదించాడు. హైదరాబాద్‌లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నాలుగు బీఏలు, మూడు ఎంఏలు చేశాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో అతనికి ఎక్కువ మార్కులు రావటంతో వర్సిటీ ప్రతినిధులు యుగంధర్‌కు ఈ నెల 30న బంగారు పథకంతో పాటు బుక్? ప్రైజ్? అవార్డు ఇవ్వనున్నారు. 2 బీఏలు, 3 ఎంఏలు : 2007లో యుగంధర్? మైనర్? బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేశాడు. 2010లో కోర్టు అతనికి జీవిత ఖైదు విధిస్తూ కడప జైలుకు పంపించింది. కేంద్ర కారాగారంలోనే ఉంటున్న యుగంధర్ తొలుత అంబేద్కర్ దూరవిద్య ద్వారా ఇంటర్ పూర్తి చేశారు. తర్వాత పాత సిలబస్ ప్రకారం రెండు బీఏలు, కొత్త సిలబస్ ప్రకారం మరో రెండు బీఏలు పూర్తి చేశాడు. అనంతరం మూడు ఎంఏలు చదివాడు. వీటితోపాటు మూడేళ్ల పాటు జైల్లో పారామెడికల్ వాలంటీర్?గా పనిచేశాడు. కంప్యూటర్ శిక్షణలోనూ మంచి పరిజ్ఞానం ఉంది. తన కొడుకు 15 ఏళ్లుగా జైలు శిక్ష అనుభవిస్తున్నాడని సీఎం స్పందించి తన కొడుకుని విడుదల చేయాలని యుగంధర్ తల్లి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ సబ్జెక్టులతో పూర్తి చేసిన బీఏ డిగ్రీలో యుగంధర్? అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి యూనివర్సిటీ గోల్డ్ మెడల్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో జరగనున్న వర్సిటీ 26 వ స్నాతకోత్సవంలో అతను బంగారు పతకాన్ని అందుకునేందుకు ఆహ్వానం అందిందని జైలు అధికారులు తెలుపుతున్నారు.'నా కొడుకు 15 ఏళ్లుగా జైలులోనే ఉన్నాడు. నాకు ఆరోగ్యం సరిగ్గా లేదు. ఇటీవలే నా భర్త చనిపోయారు. నన్ను చూసుకునేవారెవరూ లేరు. ప్రభుత్వ స్పందించి నా కొడుకుకు క్షమాభిక్ష ఇస్తే ఈ వయసులో నాకు అండగా ఉంటాడు. యుగంధర్? క్షణికావేశంలో చేసిన తప్పుకు ఇప్పటికే ఏళ్ల తరబడి జైల్లో మగ్గుతున్నాడు.

**దయచేసి నా కొడుకును నా దగ్గరకు చేర్చండి.'**

**చెంగమ్మ, యుగంధర్ తల్లి**

ఈ నేపథ్యంలో యుగంధర్ తల్లి చెంగమ్మ అతడిని విడుదల చేయాలని కన్నీటితో వేడుకున్నారు. తన కుమారుడు గోల్డ్ మెడల్ సాధించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రభుత్వం దయతలచి క్షమాభిక్ష కింద అతడిని ప్రభుత్వం తమ ఆవేదనను అర్థం చేసుకుని, తన బిడ్డకు కొత్త జీవితాన్ని ప్రసాదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి

- మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,సెప్టెంబర్ 26, పెద్దపల్లి:**



వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా,భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి,వారి త్యాగాలు,గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి,తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి,రజక సంఘ నాయకులు,జిల్లా అధికారులు,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నా విషయం తేలకపోతే సజీవ సమాధి

- మాజీ డీఎస్పీ నళిని

**టి మీడియా, సెప్టెంబర్ 26, హైదరాబాద్ బ్యూరో:**



ఈ నవమిలోపు తన విషయం తేల్చకపోతే మరణమే శరణ్యమని, జీవసమాధి అవుతానని తెలంగాణ ఉద్యమ సమయంలో డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేసిన నళిని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరణ వాంగ్మూలం పేరిట ఆమె ఫేస్‌బుక్‌లో గత వారం రోజుల నుంచి పలు పోస్టులను పెడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం తాజాగా మరో సంచలన పోస్టు పెట్టారు. తన విషయం తెలిసి కూడా సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన మరణ వాంగ్మూలాన్ని ఆర్డీవోతో రికార్డ్ చేయించడం మినహా ఇప్పటి వరకు తనకు ఇంకేమీ చేయలేదని వాపోయారు.

**నా విషయంలో ఎందుకు తాత్సారం**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని ఆదుకోవడానికి వారికి వారం కూడా పట్టలేదని మాజీ డీఎస్పీ నళిని అన్నారు. కానీ తన విషయంలో సంవత్సరాల తరబడి కావాలని తాత్సారం చేస్తున్నారని ఆక్షేపించారు. ఏ అధికారినైనా సస్పెండ్ చేస్తే 6 నెలల్లోపు విచారణ పూర్తి చేయాలని, విచారణ సమయంలో 1/3 లేదా 1/2 జీతాన్ని జీవన భృతి కింద ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలా ఇవ్వకపోవడం నేరం కిందికి వస్తుందని, సీఎం రేవంత్ రెడ్డికి 21 నెలల క్రితం తానిచ్చిన రిపోర్టుపై ఇంకా చర్యలు తీసుకోకుండా నిర్లిప్తంగా ఉన్నారని అని నళిని ఆరోపించారు. తాను ప్రాణాపాయస్థితిలో ఉన్నానంటూ మాజీ డీఎస్పీ నళిని సెప్టెంబరు 22న ఓ లేఖను తన ఫేస్‌బుక్ ఖాతాలో పోస్టు చేశారు. ఆమె చేసిన వీలునామా, మరణ వాంగ్మూలం పేరిట ఆదివారం ఉదయం 7 గంటలకు చేసిన పోస్టు రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఒక అధికారిణి, ఆయుర్వేద ఆరోగ్య సేవకురాలు, ఉద్యమకారిణి, రాజకీయవేత్త, ఆధ్యాత్మికవేత్తగా సాగిన తన జీవితం ముగియబోతుందని పేర్కొన్నారు. నెల రోజులుగా తన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని మూడు రోజులుగా నిద్రలేకుండా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడిపినట్లు ఆమె పోస్టులో చెప్పుకొచ్చారు.

**రాజీనామా చేస్తే సస్పెండ్**

తెలంగాణ కోసం ఉద్యమ సమయంలో తన డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా చేస్తే సస్పెండ్ చేశారని 12 ఏళ్లు అజ్ఞాతవాసం అనుభవించినట్లు మాజీ డీఎస్పీ నళిని పేర్కొన్నారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం తనకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని 2023 డిసెంబరు 30న కలిసి తనకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని కోరినా స్పందన లేకపోవడం బాధ కలిగించిందని నళిని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ డీఎస్పీ నళిని చేసిన పోస్టులతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సెప్టెంబరు 23న పరామర్శించారు. తన ఆరోగ్య పరిస్థితిపై నళిని బహిరంగ లేఖ విడుదల చేసిన విషయం తెలియగానే ఆమె ఆరోగ్య పరిస్థితులు, ఆవేదనను తెలుసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టర్ హనుమంతరావు వెళ్లారు. భువనగిరిలో ఉంటున్న నళిని ఇంటికి వెళ్లి ఆమెతో కలెక్టర్? మాట్లాడారు. ప్రభుత్వం అండగా ఉంటుందని వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం సాయం చేస్తుందని హామీ ఇవ్వడంతో పాటు తన సర్వీసుకు సంబంధించిన అంశాలను నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సందేశాన్ని సీఎం తెలియజేసినట్లు కలెక్టర్ మీడియాకు తెలిపారు.



## నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం మార్గదర్శకం

**టీ మీడియా ,సెప్టెంబరు 26, పెబ్బేరు :**

పెబ్బేరులో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నేటి తరానికి చాకలి ఐలమ్మ జీవితం ఒక మార్గదర్శకమని వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాటంతో పెత్తందారు అణచివేతను వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం పోరాడిన మహా గొప్ప మహనీయురాలని సమాజానికి ఆమె సేవలను గుర్తు చేశారు నేటి తరానికి ఆమె ఒక మార్గదర్శకమని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుర్రమోని రాములు యాదవ్ రజక సంఘం సభ్యులు నరసింహ సూరన్న జయన్న పారిజాతం దస్తగిరి బాలయ్యశ్రీకాంత్ రాజు తుపాన్ యూనియన్ అధ్యక్షులు ఉషన్న డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డీకే అరుణ కృషితో జిల్లాకు మహర్దశ

**టీ మీడియా ,సెప్టెంబర్ 26 ,ఆత్మకూరు :**




దేశంలోనే వెనుకబడిన ప్రాంతాలుగా 100 జిల్లాల పేర్లతో జాబితాను రిలీజ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంలో మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ కృషి మరువలేనిదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి కొనియాడారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలమేరకు వ్యవసాయ రంగంలో వెనకబడిన జిల్లాగా, కేంద్రం విడుదల చేసిన ఆస్పిరేషన్ జాబితాలో తెలంగాణ నుంచి ఎంపికైన మన నారాయణపేట జిల్లా ఉండడం నరేంద్రమోడీ దూర ద్రుష్టి, జేజమ్మ డీకే అరుణ శ్రమ మరువలేనిదని లక్ష్మీకాంత్ రెడ్డి కొనియాడారు. ఈ పథకంలో రాబోయే ఆరేళ్ల వరకు జిల్లాలోని వ్యవసాయఅవసరాలకు, పనిముట్లకు, యంత్రాలు, మిషనరీ, ఇతర అవసరాలకు భారీగా కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు విడుదల చేయబడతాయని, వ్యవసాయరంగంలో నారాయణపేట జిల్లాకు మహర్దశ రాబోతోందని తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 అస్పరెంట్స్ జిల్లాల జాబితాలో మన నారాయణపేట జిల్లా ఉండటం మన అందరి అదృష్టమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీ , ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ గారికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరో అరెళ్లపాటు జిల్లా రైతాంగానికి, వ్యవసాయ రుణాలు, పరికరాలు, ఆధునికరణకు భారీగా నిధులు ఇవ్వబోతుందని, రైతాంగం వీటిని వినియోగించుకొని, వ్యవసాయరంగంలో ఒక కొత్త విప్లవం తీసుకరావాలని, రైతాంగానికి జేజమ్మ ఒక రైతు బిడ్డగా, ఎంపి గా రైతులకు వెన్నెముకగా నిలుస్తారని బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి తెలియజేసారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**టీ మీడియా,సెప్టెంబర్ 26,రామగుండం ప్రతినిధి:**



ఏన్టీపీసీ పట్టణ రజక సేవా సంఘం అధ్యక్షులు పూసల శ్రీనివాస్,ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏన్టీపీసీ మేడిపల్లి సెంటర్ లో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి మల్లేష్,భరత్ గౌడ్,హిందూ యువ వాహిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైతరి రాజు లు హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట తొలి వీరనారి చాకలి ఐలయ్య అని అన్నారు. ఆనాడు భూమి కోసం,భుక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత అని చాకలి ఐలమ్మ వీరత్వాన్ని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొండయ్య,గంగాధర్, రాజేశం,శ్రీనివాస్, కరుణాకర్,ఐలయ్య, సత్తయ్య,రాజయ్య, నరసయ్య,లక్ష్మణ్, రఘుపతి,తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**టీ మీడియా సెప్టెంబర్ 26, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు. దేవరకద్ర మండలం మినిగొని పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వెంకటయ్య , మైబు గారు, శీను, గోవర్ధన్ రెడ్డి మరియు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు బీజేపీ కార్యకర్తలు నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జియంఆర్ అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.



## జామియా మసీద్ నూతన యూత్ కమిటీ

**టీ మీడియా ,సెప్టెంబర్ 26, అమరచింత**

వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని జుమ్మా నమాజ్ అనంతరం ప్రజల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా అల్తాఫ్ హుస్సైన్,ఉపాధ్యక్షులు మహేబూబ్ పాషా, గౌస్,ప్రధాన కార్యదర్శి గా అరిఫ్, సహాయ కార్యదర్శులు అయూబ్ సమీర్, కోశాధికారి ఇమ్రాన్,కమిటీ సలహాదారులు గాషకీర్, సయ్యద్ సభ్యులు హనీఫ్, జహంగీర్ఇర్ఫాన్, తాహేర్, సాదిక్ ,అథిక్, ఆసిఫ్, ఇమ్తియాజ్, సయ్యద్ ఇమ్తియాజ్ షామి, అల్మాస్, కొత్త కమిటీ సంకల్పం జామియా మసీద్ అభివృద్ధి, శ్రేయస్సు మరియు సామాజిక సేవ కోసం అంకితభావంతో కృషి చేస్తామని నూతన కమిటీ బలమైన హామీ



## గోకినేపల్లిలో తీరిన విద్యుత్ కష్టాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 26,ముదిగొండ**

శ్రీ కనకదుర్గ రైస్ మిల్లు దగ్గర ఓల్టేజ్ సరిపోవడం లేదు ట్రాన్సఫర్మర్ మారవాలని ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ భట్టి కి విజ్ఞప్తి చేయగా భట్టి చొరవ తో గోకినేపల్లి గ్రామం లో స్థలం , విద్యుత్ పరిశీలన చేసి నూతనట్రాన్స్ఫర్మ్ వేసి ప్రజలు యొక్క ఇక్కట్లు తీర్చారు. కొత్త ట్రాన్స్ఫర్మ్ రావడానికి కృషి చేసిన రమేష్ బాబు సీపార్స్ చేసిన భట్టి కి ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో పొన్నం రమేష్ మీగడ. నాగేశ్వరావు మీగడ. కోటయ్య తోటమళ్ళ. రవి ఆ వీధి వారు తదితరులు హాజరయ్యారు.

## చాకలి ఐలమ్మ జన్మదినం

**టీ మీడియా సెప్టెంబర్ 26 ఆత్మకూరు :**




వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించరు. అనంతరం తిప్పడంపల్లి గ్రామానికి చెందిన17 మంది ఇందిరమ్మ లబ్ధిదారులు ఇండ్ల పట్టాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి రహమతుల్లా, ఆత్మకూర్ మున్సిపాలిటీ కమిషనర్ చక్కని శశిధర్ , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శీను, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరమేష్ ,యువజన కాంగ్రెస్ నాయకుడు తులసి రాజు యాదవ్ గ, ఈర్లదిన్నె శీను, రఫీ, షాలు టైగర్ , సాయి రాఘవేంద్ర , మన్యం అక్షర స్కూల్ దామోదర్ నాగేష్ ,అశోక్, మేస్త్రి వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# బలపడుతున్న తీవ్ర అల్పపీడనం

- రాష్ట్రంలో 5 రోజులు భారీ వర్షాలు
- ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ

**టి మీడియా, సెప్టెంబర్ 26, అమరావతి బ్యూరో :**
బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం బలపడుతుందని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఈ అల్పపీడనం కొన్ని గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. అది రేపు (శనివారం) ఉదయానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశముందని అంచనా వేశారు. దీని ప్రభావంతో 5 రోజులపాటు మోస్తరు వర్షాల రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం, విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రాలు తెలిపాయి. రానున్న 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, ప.గో., కోనసీమ, కర్నూలు ఎల్లో అలెర్ట్? ఇచ్చారు.ఇదిలా ఉండగా ఇవాళ నంద్యాల, అనంతపురం, కడప జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురస్తాయని



తెలిపింది. కోస్తా తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఐ సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. కృష్ణపట్నం మినహా మిగతా ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.దూసుకొస్తున్న వాయుగండం: వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతుండగా, మరోవైపు తూర్పుమధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ, నేడు వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే 5 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.శనివారం వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం తదితర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంలో 89.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద కొనసాగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టులో 2,80,903 క్యూసెక్కులు చేరుతోంది. శ్రీశైలం నుంచి 3,61,401 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,026 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పది స్పిల్ వే గేట్లను 10 అడుగులు ఎత్తి 2,66,060 క్యూసెక్కులు నాగార్జునసాగర్?కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.80 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.91 టీఎంసీలుగా కొనసాగుతోంది.దామిని"తో అప్రమత్తం: మీ మొబైల్?లో దామిని యాప్? ఉంటే పిడుగుల సమాచారాన్ని మీరే తెలుసుకోవచ్చు. ఇది ఆండ్రాయిడ్, ఐఫోన్? రెండింటిలోనూ డౌన్?లోడ్? చేసుకోవచ్చు. ఈ యాప్? ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. మనకు దగ్గరలో 20 నుంచి 20 కిలోమీటర్లు పరిధిలో పిడుగులు పడే అవకాశాలు ఉంటే గనక ఈ యాప్? మనల్ని ముందుగానే అప్రమత్తం చేస్తుంది. అలాగే కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్లు ఈ యాప్?లో నమోదు చేయవచ్చు. దాంతో వారిని అప్రమత్తం చేసే వీలుంటుంది.

## తండ్రి ప్రధానోపాధ్యాయులు కూతురు జిల్లా సహాయ లెక్కల తనిఖీ అధికారి

**టీ మీడియా సెప్టెంబర్ 26,ఎండపల్లి:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సాంబయ్య పల్లి గ్రామానికి కి చెందినఉపాధ్యాయుడు రవీందర్ రెడ్డి,కూతురు నిఖిల రెడ్డి వరుసగామూడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఒకటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించింది.2019,లో కేడిసిసి బ్యాంకు అర్హత పరీక్షలో క్లర్కు సహాయ మేనేజర్ ఉద్యోగం సాధించి, సెంట్రల్ సెక్రటేరియాట్ సర్వీస్ లో అసిస్టెంట్ సేక్షన్ ఆఫీసర్ గా గ్రూప్ 2 పరీక్షలో విజయం సాధించి కరీంనగర్ లో డిప్యూటీ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తూనె పట్టు వదలకుండా మళ్ళీ గ్రూప్1పరీక్షలు రాసిబుధవారం విడుదలైనగ్రూప్1 ఫలితాలాల్లో జిల్లాసహాయ కలెక్కల తనిఖీ అధికారిగా ఎంపికయ్యారు. నిరూపించిన నిఖిలరెడ్డిని ఎండపల్లి గ్రామస్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయసంఘాలుఅభినందించారు.



## చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం

**టీ మీడియా, సెప్టెంబర్ 26,మేడ్చల్:**
సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొని నివాలర్పించిన మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ అనంతరం మన్నే రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ధీర వనిత అని సబ్బండ వర్గాల ప్రజల కోసం పాటుపడిన వ్యక్తి చాకలి ఐలమ్మనీ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తారా సింగ్ నాయక్, కుత్బుల్లాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గట్టు అశోక్, కరాటే శంకర్, వెంకటస్వామి, బద్రి, కుమార్, జయ, కుమారి, బాలస్వామి, రమేష్, మైత్రి నగర్ తెలుగు తల్లి నగర్ వాసులు పాల్గొన్నారు



## భవాని మాతను దర్శించుకున్న ఫాక్స్ చైర్మెన్

**టీ మీడియా,సెప్టెంబర్26, ఎండపల్లి:**
ఉమ్మడి వెల్గటూర్ మండలాలోని పలుగ్రామాలలోకొలువుతీరిన భవాని మాతను దర్శించు కున్న ఎండపల్లి ఫాక్స్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రరెడ్డి.ఈ సందర్భంగా నిర్వహణకై మండపానికి నిత్య పూజలకార్యక్రమాల ఖర్చులకై కొంత నగదును నిర్వహులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. భక్తి శ్రద్దలతో భవాని మాతను దర్శించుకోవడం సంతోషంగా ఉందని గ్రామాలల్లో ప్రజలు భక్తి శ్రద్ధలు చూపించడం సంతోష కరమణి ప్రజలకు భవాని మాత అనుగ్రహం కరుణ కటాక్షంబులు ఎల్లా వేళలు ఉండాలని అమ్మవారి ఆశీర్వాదం తో పంటలు బాగా పండి రైతులు ఆనందంతో ఉండాలనిఅన్నారు.రానున్న సద్దుల బతుకమ్మ,దసరా పండుగలకు ఉమ్మడి మండలాల ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.



## బతుకమ్మ ఘాట్‌ల ముందస్తు ఏర్పాటు

**టీ మీడియా,సెప్టెంబర్ 25, ఎండపల్లి:**
మండలం రాజారాంపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఘాట్ ల వద్ద ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నారు. బతుకమ్మ ఆడుకునే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఘాట్ ల వద్ద జేసీబీ సహాయం తో చదును చేసి మహిళలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, మహేందర్, నాయకులు గాజుల విజయ్, గొల్లే మహేందర్,గుండ్ల చంద్రమౌళి,గ్రామ పంచాయితీ సిబ్బంది సుధమల్ల విష్ణు, దేవి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దేహము ప్రజాసేవకే అంకితమిచ్చిన పుట్ట వరలక్ష్మి

### -సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి

**టీ మీడియా, సెప్టెంబర్ 26 ,వనపర్తి ప్రతినిధి :**
వనపర్తి జిల్లా సిపిఎం కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సతీమణి అకాల మరణం పార్టీకి,తమ కుటుంబ సభ్యులకు తీరని లోటని పుట్ట వరలక్ష్మి మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తన శరీరమంతా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేయాలనే గొప్ప నిర్ణయాన్ని సీపీఎం, వనపర్తి మెడికల్ కళాశాల వైద్య బృందం ప్రశంసించింది.
శుక్రవారం వరలక్ష్మీ మృతదేహానికి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ,రాష్ట్ర నాయకత్వం,పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శులు, ప్రజాసంఘాల నేతలు తదితరులు నివాళులు అర్పించారు.అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల అనాటమీ డిపట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ డా"డేవిడ్,ఆయన బృందానికి పార్థివ దేహాన్ని అప్పగించారు.ఈ రకంగా అప్పగించడాన్ని మెడికల్ కళాశాల విద్యార్థులు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం

### - జిల్లా కాంగ్రెస్ నాయకులు మదూరి సైదారావు పటేల్

**టీ మీడియా సెప్టెంబర్ 26 ఖమ్మం:**



స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం జీవో 09 విడుదల చేసింది..బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు మదూరి సైదారావు పటేల్ హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరించి, ఆర్డినెన్స్‌ను తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లను వర్తింపజేయడానికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని అన్నివర్గాలు హర్షిస్తున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో స్థానికసంస్థల ఎన్నికలకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీలకు పదవులు దక్కుతాయని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**టీ మీడియా,సెప్టెంబర్ 26,ఎండపల్లి:** మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 130వజయంతివేడుకలను రజక సంఘంఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ ఉద్యమాల్లో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమని నిజాం పాలనలో విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు ఆమెకుస్ఫూర్తిదాయకమైన చరిత్రనుఅందించిందని ఐలమ్మ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించిందని విరనారి ఐలమ్మ ఇప్పటి సమాజానికి స్ఫూర్తి దాయాకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నేరెళ్ల అశోక్, ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సాగర్, గౌరవ అధ్యక్షులు కాల్వ రమేష్,ప్రధాన కార్యదర్శి మైలారం సతీష్,గన్నేరువరం సతీష్, నేరెళ్ల నరసయ్య, గన్నేరువరం శ్రీనివాస్, ఎండపల్లి అధ్యక్షులు నస్పూరి మల్లేష్, కాంపల్లి సంపత్, పెద్దయ్య, శ్రీధర్, శ్రీకాంత్,రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## కొడుకులను చంపాలని డెత్ డైరీ

### -ఇప్పటికే -ఇద్దరిన్ని హత్య,మరో పిల్లవాడికి ప్లాన్

**టీ మీడియా, సెప్టెంబర్ 26 ,మహబూబాబాద్ :** తన డెత్ డైరీలో మొదట ముగ్గురు పిల్లలను చంపేయాలని భావించుకుంది. ఒక్కో కన్న కొడుకులను చంపాలని డెత్ డైరీ రాసుకున్న తల్లి.. అనుకున్నట్లుగానే..!ఖాకీలా గుండెను సైతం కదిలించిన హృదయవిదారక ఘటన ఇది.. మహబూబాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన పసిపిల్లల వరుస హత్యల మిస్టరీని ఛేదించిన పోలీసులే షాక్ అయ్యారు. ఆ పిల్లల ప్రాణాలు మింగేసింది కన్న తల్లే అనే చేదు నిజం తేల్చి కటకటాల్లోకి పంపారు. పిల్లల హత్యలకు డెత్ డైరీ డిసైడ్ చేసుకున్న ఆ కసాయి తల్లి ఇద్దరు కన్న కొడుకుల అతి కిరాతకంగా చంపి వారి హత్యల వెనుక ఓ పిట్టకథ అల్లి అందరిని తప్పుదారి పట్టించింది. కానీ చిన్న క్లూ సహాయంతో ఆ కసాయి తల్లిని పట్టేసిన పోలీసులు కటకటాల్లోకి పంపారు.కన్నబిడ్డ అరికాళ్లకు ముల్లు గుచ్చుకుంటే చాలు ఏ తల్లికైనా గుండె తల్లడిల్లిపోతుంది. కానీ ఈ కసాయి తల్లికి మనసేలా వచ్చిందో ఏమో.. పేగు తెంచుకుని పుట్టిన కన్న బిడ్డలను వరుసగా ఇద్దరు కొడుకులకు హతమార్చి పిట్టకథలతో జనం దృష్టి మరల్చే ప్రయత్నం చేసింది. కానీ ఖాకీల కళ్ళు ఆ తల్లి నేరాన్ని పసిగట్టాయి. కన్న తల్లే హంతకురాలని తేల్చి కటకటాల్లోకి పంపారు. మొదటి బాలుడిది సాధారణ మరణం అని అంతా భావించినప్పటికీ, రెండో కొడుకు హత్య విచారణలో అసలు కథ బయటపడింది..



ఈ దారుణ ఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో జరిగింది. శిరీష-ఉపేందర్ దంపతులకు ముగ్గురు కుమారులున్నారు. వీరి చిన్న కొడుకు రెండు నెలల నేహాల్ అనే బాలుడు జనవరి 15వ తేదీన చనిపోయాడు..ఇంటి సమీపంలోని నీళ్ల సంపులో విగతజీవిగా పడి మృతి చెందాడు. ఆ బాలుడు మరణం ప్రమాదవశాత్తు జరిగిందని అంతా భావించారు. అంతటితో కథ ముగిసింది.అయితే పెద్ద కొడుకు మనీష్ కుమార్ పై నెల రోజుల క్రితం హత్యాయత్నం జరిగింది. ఇంట్లో తల్లి పక్కనే నిద్రిస్తున్న బాలుడి మెడపై కత్తితో దాడి జరిగింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన కొడుకుపై హత్యాయత్నం చేశారని హడావుడి చేసిన తల్లి ఆసుపత్రిలో చేర్చడంతో అతనికి తిరిగి ప్రాణం పోసుకుంది. మనీష్ మృత్యుంజయుడు అయ్యాడని అంతా భావించారు. ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మనీష్ కుమార్‌ను మృత్యువు మరోసారి వెంటాడింది. సెప్టెంబర్ 24వ తేదీ రాత్రి మెడకు తాడుతో బిగించి హత్య చేశారు. చిన్న కొడుకు చనిపోయిన ఎనిమిది నెలల వ్యవధిలోనే పెద్ద కొడుకు కూడా చనిపోవడంతో ఆ కుటుంబంతో పాటు ఊరంతా తల్లడిల్లిపోయింది. పెద్ద కొడుకు మనీష్ ను ఎవరు హత్య చేశారో తెలియక, ఊరంతా భయానక వాతావరణం ఏర్పడింది. బోరున విలపిస్తున్న ఆ తల్లిని చూసి ప్రతి ఒక్కరూ అయ్యో పాపం అని గుండెలు బాదుకున్నారు.పోలీసుల నిఘానేత్రం బయటపెట్టిన అసలు నిజాలు తెలిసి ఊరంతా షాక్ అయ్యారు. ఆ పసిపిల్లలపై పడి గుండెలు బాదుకున్న కన్నతల్లే హంతకురాలని పోలీసులు తేల్చారు. భర్త తాగుడుకు బానిసై, వివాహేతర సంబంధాలతో తనను చిత్రహింసలు పెడుతుండడంతో శిరీష ఆత్మహత్య చేసుకోవాలని భావించింది. తన మరణంకంటే ముందు తన ముగ్గురు బిడ్డలను కడతేర్చి తాను కూడా ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంది . తన డెత్ డైరీలో మొదట ముగ్గురు పిల్లలను చంపేయాలని భావించుకుంది. ఒక్కో పిల్లవాడికి ఒక్క టైపు స్కెచ్ వేసిన తల్లి, ఇప్పటికే ఇద్దరిని హత్య చేసింది. మరో పిల్లవాడికి కూడా ప్లాన్ చేసుకుంది. విచారణలో భాగంగా కన్నతల్లిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అసలు కథ బయట పెట్టారు.. అ కసాయి తల్లిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## కొండ దేవయ్య పటేల్ నుంచి సభ్యత్వం అందుకున్న మదూరి సైదారావు పటేల్

**టీ మీడియా, సెప్టెంబర్ 26, ఖమ్మం :**



ఖమ్మం జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం రాపర్తి శరత్ కార్పొరేటర్ ఆఫీస్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఫండ్స్ నిధులు సాధించకోవాలంటే మనం ఐక్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో మన జనాభా లెక్కల కోసం ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల సభ్యత్వం నమోదు చేయాలి. ప్రతి గ్రామ, మండల, డివిజన్, నియోజక వర్గ, పట్టణ, జిల్లా కమిటీలు వేయాలని సూచించారు. మున్నూరుకాపు పటేల్స్‌కు అండగా నిలబడే వారికే కమిటిలో స్థానం కల్పించాలన్నారు. కాబట్టి ముందుగా రాష్ట కమిటీ సభ్యులుగా కొంత మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శెట్టి రంగారావు పటేల్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి దేవేందర్ పటేల్, స్టేట్ సెక్రటరీ గోవిందు శ్రీనువాసురావు, రాష్ట సహాయ కార్యదర్శి సూరంశెట్టి కిషోర్ పటేల్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేముల కృష్ణ ప్రసాద్ పటేల్స్‌కు నియామక పత్రాలు కొండ దేవయ్య పటేల్ అందజేశారు. వారు మాట్లాడూతు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్నూరుకాపు పటేల్ జనాభా లెక్కల సేకరణ కోసం పది వేల మందికి సభ్యత్వం కోసం బుక్స్ నూతన కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి కొత్తా సీతారాములు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ పొదిల రవికుమార్, కనకం జనార్ధన్, కనిశెట్టి నర్సయ్య, సూరంశెట్టి నాగభూషణం, కార్పొరేటర్లు రాపర్తి శరత్, చామకూరి వెంకట నారాయణ,మదూరి సైదారావు, నరాల నరేష్, చెరుకూరి పూర్ణ, జివివిఎల్ నాగేశ్వరరావు, చౌడం నరసింహారావు, విప్లవ్ కుమార్, వీసరి అంజయ్య, పోతగాని రమణకుమార్, తాళ్ళూరి సోమయ్య, మాదంశెట్టి హనుమంత రావు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, సూరయ్య, ఆర్ కె నాయుడు, జయప్రకాశ్ పటేల్స్ తదితరులు పాల్గొన్నారు.